ది కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

డి.యి.వి. నెం. 130/2005-06 తేది : 20.06.2005

సర్క్యులరు

విషయము : జిల్లాలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీలు, మహిళా రైతుల నుండి బ్యాంకు బ్రాంచి ద్వారా, PACS ద్వారా రైతుమిత్ర గ్రూపులు ప్రారంభించి, గ్రూపులకు ఋణ సౌకర్యము కలిగించుటకు సూచనలు, సలహాలు తెలియపర్చుట గురించి.

సూచిక : 1. NABARD : AP R.O. Hyd/RMG-35/2005-06, dt. 20.04.05
2. APCOB : IF/Adv/RMG/Policy/2005-06, dt. 20.05.05

పై సూచికల ద్వారా నాబార్డు మరియు ఆప్‌కాబ్ వారి నుండి రైతుమిత్ర గ్రూపులకు ఋణ సౌకర్యము కలిగించుటకు సూచనలు మరియు guidelines తెలియపర్చియున్నారు. సదరు guidelines మరియు రైతుమిత్ర అప్లికేషను ది. 31.05.05 మరియు 1.6.2005 తేదీలలో బ్రాంచి మేనేజర్లు సమీక్షా సమావేశములలో సప్లై చేసియున్నాము. సదరు guidelines తో పాటు ఈ క్రింది తెలియపర్చిన సూచనలు, నిబంధనలు పరిగణనలోనికి తీసుకొని రైతుమిత్ర గ్రూపులకు ఋణములు మంజూరు చేయవలసినదిగా టార్గెటు నిర్ణయించి పంపించియున్నాము. కావున అర్హత కలిగిన గ్రూపులకు యీ ఖరీఫ్ సీజనులో ఋణములు మంజూరు చేయవలయును.

1. బ్రాంచీలలో మరియు PACS లలో గ్రూపు పేరున సేవింగ్స్ బ్యాంకు అకౌంటు ప్రారంభించవలెను. ఈ రైతు మిత్ర గ్రూపుల యందు రైతులు, కౌలుదారులు, రైతుకూలీలు, మహిళా రైతులు మెంబర్లుగా ఉండవచ్చును.
2. ఒక్కొక్క రైతుమిత్ర గ్రూపు నందు 15 నుండి 20 మంది వరకు మెంబర్లుగా ఉండవచ్చును.
3. ఒక కుటుంబములో ఒక్కరు మాత్రమే సభ్యత్వము కలిగి ఉండవలెను.
4. గ్రూపు సభ్యుల నుండి ఒక కన్వీనర్, ఒక కో-కన్వీనర్‌ను ఎన్నుకొనవలెను. గ్రూపు యొక్క రికార్డులు వ్రాయు బాధ్యత వారు కలిగియుందురు.
5. రైతుమిత్ర గ్రూపుల సభ్యుల ప్రతి ఒక్కరు నెలకు 50 రూ॥లు తగ్గకుండా సంఘము ద్వారా బ్యాంకులో పొదుపు చేయవలెను. ఎన్నుకొనబడిన కన్వీనరు నాబార్డు ద్వారా ఇచ్చు శిక్షణ పొందవలెను.

రైతుమిత్ర గ్రూపులకు మంజూరు చేయబడు ఋణ విధానము :-

1. రైతుమిత్ర గ్రూపులకు మొదటి డోసుగా పంట ఋణము మాత్రమే మంజూరు చేయవలెను. రైతుమిత్ర గ్రూపులవారికి తయారు చేయు క్రెడిట్ ప్లాను ప్రకారం మెంబరు పేరు, అతడికి గల ఆస్తి వివరములు పొలములో పండు పంట, అప్పుకోరు మొత్తము, అప్పు తీర్చు కాలము వాటి వివరములు రైతుమిత్ర అప్లికేషన్‌లో పూరించవలయును. మంజూరు నిమిత్తము సెంట్రల్ ఆఫీసుకు పంపవలెను.
2. కౌలుదారు తన కౌలు చేయుచున్న భూమి వివరములు కన్‌ఫర్‌మేషన్ సర్టిఫికేట్ (ధృవీకరణ పత్రము) జత చేయవలెను. మంజూరు అయిన రైతుమిత్ర గ్రూపు లోన్సు separate లెడ్జరు నందు నమోదు పరచవలెను.
3. రైతుమిత్ర గ్రూపులకు యిచ్చు ఋణములు జనరల్ లెడ్జరునందు ఈ క్రింద Code లో నమోదు చేయవలెను. "Code No. 4320"
4. రైతుమిత్ర గ్రూపుల వారు పొదుపు చేసిన మొత్తము అందుకు రాబడిన వడ్డీ గ్రూపునకు రాబడిన ఇతరత్ర ఆదాయము మరియు గవర్నమెంటు నుండి రాబడిన మేచింగ్ గ్రాంటు కలిపి కార్పస్ (Corpus) గా నిర్ణయించి దానికి గరిష్టము 20 రెట్లు వరకు (1:20 వరకు) క్రెడిట్ లిమిట్‌కు లోబడి అప్పు మంజూరు చేయవలెను.

Contd., 2

5. 1. పంట ఋణముల వలె వడ్డీ రేటు సంఘములవారికి 8.25% బ్యాంకు యిచ్చు ఋణములపై వసూలు చేయవలెను. సంఘము రైతుమిత్ర గ్రూపు నుండి 11% వసూలు చేయవలెను.

2. బ్యాంకు డైరెక్టుగా రైతుమిత్ర గ్రూపులకు ఋణము మంజూరు చేసినచో అట్టి ఋణములపై 11% వసూలు చేయవలెను.

6. **గడువు తేది :** వసూళ్ళు (పంట ఋణములు) పండిన పంట చేతికి వచ్చే సమయము లేదా అప్పు తీసుకున్న దగ్గర నుండి సంవత్సర కాలపరిమితి, రెండు అంశములలో ఏది ముందు వస్తే ఆ అంశము పరిగణనలోనికి తీసుకొనవలెను.

7. ప్రస్తుత సంవత్సరములో బ్రాంచి మేనేజరు రు. 50,000/-లు వరకు రైతుమిత్ర గ్రూపులకు ఋణములు బ్రాంచి స్థాయిలో మంజూరు చేయవచ్చును. అంతకు మించిన మొత్తము మంజూరు కొరకు సదరు అప్లికేషనును సెంట్రల్ ఆఫీసుకు పంపవలెను.

8. **Financing Defaulters :-** గ్రూపులో ఒక్కరు లేక ఇద్దరు మెంబర్లు అప్పు చెల్లించకుండా ఉన్న యెడల వారికి అప్పు ఇచ్చుట మినహాయించి మిగిలిన వారికి ఋణ సౌకర్యము కలిగించవలెను. గ్రూపులో ఎక్కువమంది వాయిదా మీరిన ఎడల ఆ గ్రూపునకు అప్పు నిలిపివేయవలెను. బ్రాంచి మేనేజరుగారు స్వయముగా మంచి గ్రూపులను సెలక్టు చేసుకొనవలెను. గవర్నమెంటు నుండి రాబడిన మాచింగ్ గ్రాంటు రు. 2,500/-లు దుర్వినియోగము చేసినవారు ఋణసౌకర్యమునకు అనర్హులు.

9. RMG గ్రూపుల వారు రెగ్యులర్‌గా మీటింగులు జరుపుట, పొదుపు చేయుట Internal Lending, వాయిదా లోపల తిరిగి అప్పు చెల్లించుట, పుస్తకములు, రికార్డులు సక్రమముగా వ్రాయించువారికి ఆరు నెలలు దాటిన తరువాత అర్హులుగా నిర్ణయించవచ్చును.

10. **Insurance Scheme :** క్రాప్ లోనుల ఇన్స్యూరెన్సు విధిగా చేయించవలెను. గ్రూపు మెంబర్లకు కూడా జనతా ఇన్స్యూరెన్సు స్కీము క్రింద ఇన్స్యూరెన్సు చేయవలెను.

11. రిస్క్ ఫండ్ : గ్రూపులోని ప్రతి మెంబరు నెల ఒక్కింటికి పది రూపాయలు రికరింగ్ డిపాజిట్టు గ్రూపు ద్వారా చేయవలెను.

12. మహిళా రైతుల పేర భూములు ఉన్న యెడల వారు కూడా రైతుమిత్ర గ్రూపులలో చేరి ఋణ సౌకర్యము పొందవచ్చును.

13. సెంట్రల్ ఆఫీసు నిర్దేశించిన లోను డాక్యుమెంటేషను పూర్తిగా తయారు చేయవలెను.

కావున బ్రాంచి మేనేజర్లు పై వివరములు క్షుణ్ణముగా చదువుకొని రైతుమిత్ర గ్రూపులను సెలక్టు చేసుకుని బ్యాంకు రూల్సుకు లోబడి ఋణ సౌకర్యము కలుగచేయవలసినదిగా కోరడమైనది.

DESPATCHED
23.6.10

(సం.) కె. నాగమల్లేశ్వరరావు
జనరలు మేనేజరు

టు
అందరు బ్రాంచి మేనేజర్లకు
అందరు నోడల్ ఆఫీసర్లకు
అందరు ఎ.జి.యం. మరియు డి.జి.యం.లకు
అన్ని సహకార సంఘముల సెక్రటరీలకు